చివ్వెంల : పశుగ్రాసం కోసం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి విరాళం అందిస్తున్న జీవన్‌రెడ్డి

ఎడ్లబండ్లకు మద్దిరాలలో ఘనస్వాగతం

మద్దిరాల, ఏప్రిల్ 22 : సూర్యాపేట నియోజకవర్గం నుంచి వరంగల్ సభకు వెళ్లే ఎడ్ల బండ్లు మంగళవారం రాత్రి మద్దిరాల మండలానికి చేరుకోగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వచ్చే గులాబీ సైనికులని చూసి రేవంత్‌రెడ్డి గుండెల్లో గులాబీ రైళ్లు పరుగెత్తాలన్నారు. అమలు కాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ నయవంచనకు గురిచేసిందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చడానికి ఈనెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ బహిరంగ సభకు గులాబీ శ్రేణులు దండుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేందర్‌రావు, మద్దిరాల మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ ఉన్నారు.

ఎడ్ల బండి జీవాల పశుగ్రాసానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడి విరాళం

చివ్వెంల : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఏడ్లబండ్లపై హన్మకొండ జిల్లా ఎల్కతుర్తికి బయల్దేరుతున్న అత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్ రైతుల ఎడ్ల పశుగ్రాసం కోసం బీఆర్ఎస్ చివ్వెంల మండలాధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి మంగళవారం రూ.5వేలు అందించారు. ఈ మొత్తాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి అందించారు.

మఠంపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి

ఉద్యమ పార్టీతోనే అభివృద్ధి

- నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి
- బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

మఠంపల్లి, ఏప్రిల్ 22 : 25 ఏండ్ల ఉద్యమ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారత్ గ్యాస్ పక్కన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని వర్దాపురంలో బీఆర్ఎస్ నేత యల్లావుల నాగయ్య తల్లి లక్ష్మమ్మ, పార్టీ సోషల్ మీడియా సభ్యుడు నందిపాటి సోమయ్య తల్లి శాంతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమాలలో పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ జడ్పీటీసీ బాణోతు జగన్‌నాయక్, నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా అశోక్, ఉపాధ్యక్షుడు ఇదెల వెంకట్‌రెడ్డి, కోట నాయక్, బత్తుల సైదయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కోలాహలం లక్ష్మీనరసింహారాజు, శంకరయ్య, గాయం రామానుజరెడ్డి తదితరులున్నారు.

పంచాయతీ ట్యాంకర్లు పక్కదారి!

జాన్‌పహాడ్ గ్రామంలో ప్రైవేట్ వ్యక్తుల భవన నిర్మాణాలకు ఉపయోగిస్తున్న గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్

పాలకవీడు, ఏప్రిల్ 22 : గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు నీళ్లు పోయడం, గ్రామ ప్రజల తాగునీటి అవసరాలకు పంచాయతీలకు మంజూరు చేసిన నీటి ట్యాంకర్లు ప్రస్తుతం పక్కదారి పడుతున్నాయి. మండలంలోని జాన్‌పహాడ్‌లో పంచాయతీ వాటర్ ట్యాంకర్‌ను ఓ ప్రైవేట్ వ్యక్తి భవన నిర్మాణానికి ఉపయోగిస్తున్నారు. ఓ వైపు గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుంటే స్థానిక అధికార పార్టీ నాయకులు మాత్రం ప్రజా అవసరాల వాటర్ ట్యాంకర్‌ను ఇలా ఇష్టారాజ్యంగా వాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును వివరణ కోసం ఫోన్‌లో ప్రయత్నించగా కాల్ లిఫ్ట్ చేయలేదు.

ఇంటర్ ఫలితాల్లో 'జయ' ప్రభంజనం

విద్యార్థులను అభినందిస్తున్న జయ కళాశాల యాజమాన్యం

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 22 : తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయ దుందుభి మోగించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి.మనోవర్షిత 468, డి.సిరి 468, ఆర్.సిద్ధార్థ 468, ఎండీ సాదియా 467, బి.శ్రీవర్ష 466, జి.శ్రీనిఖ 466, ఎన్.అషువర్ధన్‌రెడ్డి 466, ఎం.డి.ముస్కాన్ 466, ఎండీ అజీజుర్ రహమాన్ 466, ఎన్.శ్రీలక్ష్మి 465, ఎన్.నిహారిక 465, డి.లాస్య 466, ఎండీ ముస్తఫా ఖాన్ 465, బైపీసీలో జె.శ్రీనిత్య 432, ఎం.విజిత 430, జె.మానస 430మార్కులు సాధించగా 460కి పైగా 46మంది, 450కి పైగా 71మంది విద్యార్థులు మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.యామిని 992, వి.బిందు మాధవి 991, ఎ.అమిత్‌సూర్య 989, బి.రిషిక 989, టి.అమూల్య 988, ఎన్.నక్షత్ర 988, జి.తేజశ్రీ 978 మార్కులు సాధించగా 980కి పైగా 13, 950కి పైగా 43మంది విద్యార్థులు మార్కులు పొందారు. విద్యార్థులను కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అభినందించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మఠంపల్లి, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ కాలేజీ విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఏ.శ్రావణి 971, జూనియర్ ఇంటర్ సీఈసీలో ఈ.శ్రావణి 450, మట్టపల్లిలో గల నాగార్జున సిమెంట్స్ పరిశ్రమ కళాశాలకు చెందిన ఐశ్వర్య ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 985, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన డి.నవ్య సీనియర్ ఇంటర్‌లో 956, మొదటి సంవత్సరం ఎంపీసీలో పూర్ణిమకు 464 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు.

ఆత్మకూర్.ఎస్ : మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 92శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 63మంది విద్యార్థులకు గాను 58మంది పాస్ అయినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో గల పీఎం శ్రీ మోడల్‌స్కూల్‌లో సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎన్.సాయిశ్రీ 978, బైపీసీలో ఆర్.శైలజ 88, బి.సారిక 956, టి.శ్రీ విద్య 874, సీఈసీలో జి.చంద్రకళ 873, షేక్ మహిబూబ్‌బీ 831 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో బి.యామిని 416, టి.సత్య 409, బైపీసీలో లక్ష్మి382, బి.ఇందు 380 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి అభినందించారు.

నాగారం : మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో సీనియర్ ఎంపీసీలో ఆడెపు లహరి 969, బైపీసీలో పాల్వాయి ఉజ్వల 956, జూనియర్ ఇంటర్‌లో నఫియా అంజుమ్ ఎంపీసీలో 393, బైపీసీలో మల్లెపాక శృతి 421 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ బల్లూరి చంద్రబాబు అభినందించారు.

వైకుంఠాపురం పంచాయతీ కార్యదర్శిపై ఎంపీఓకు ఫిర్యాదు

నేరేడుచర్ల, ఏప్రిల్ 22 : మండలంలోని వైకుంఠాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినీతిని అరికట్టి గ్రామ ప్రజలను కాపాడాలని సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున మంగళవారం ఎంపీఓ జి.హరిసింగ్‌కు వినతి ప్రతం అందించారు. కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఇంటి పరిమిషన్ కోసం డబ్బు వసూలు చేసి పనులు సరిగా చేయడం లేదని ఆరోపిస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శిని వెంటనే విధుల నుంచి తొలగించాలని వినతి ప్రతంలో కోరారు.

తుంగతుర్తి : మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్‌రావు

సూర్యాపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకుడు వై.వెంకటేశ్వర్లు

తిరుమలగిరి : చక్రూ తండాలో రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

• బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్‌రావు

తుంగతుర్తి, ఏప్రిల్ 22 : బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండాగాని రాములుగౌడ్, మట్టిపల్లి శ్రీశైలం, దొంగరి శ్రీను, గుండగాని దుర్గయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సోలిపేట, రామారం, హనుమతండా, రత్నపురం గ్రామాల్లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాను సారం మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలి : వై.వెంకటేశ్వర్లు

సూర్యాపేట టౌన్ : ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకుడు వై.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన బీఆర్‌టీయూ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ, హమాలీ మేస్త్రీలు రాములు, నరసింహ, నాగయ్య, అశోక్, నాగిరెడ్డి, శ్రీను, రవి పాల్గొన్నారు.

నడిగూడెం : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ అన్నారు. మండల కేంద్రంలో సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు.

తిరుమలగిరి : రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

తిరుమలగిరి : మండల పరిధిలోని కోక్యా నాయక్‌తండా పంచాయతీ పరిధిలోని చక్రూ తండాలో పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు తరలి రావాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి బొట్టు పెట్టి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ బోడ్డు సుజాత సైదులు, యాకూబ్‌నాయక్, నాని పాల్గొన్నారు.

జాతరలా తరలి రావాలి

నూతనకల్ : రజతోత్సవ సభకు జాతరలా తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముస్న మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడగా మండల కార్యదర్శి బత్తుల సాయిల్, మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్దుల లింగరాజు, నాయకులు విద్యాసాగర్, మొగుళ్ల వెంకన్న, బత్తుల విజయ్, మహేశ్వరం మల్లికార్జున్, ఉప్పల వీరు యాదవ్, మూగుండ్ల సైదులు, రేసు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కేంద్రాల నుంచి త్వరగా తరలించాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

పెన్‌పహాడ్ అనాజిపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

పెన్‌పహాడ్, ఏప్రిల్ 22 : రైస్ మిల్లుల వద్ద ధాన్యంలో ఎలాంటి కోతలు లేకుండా చూడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పెన్‌పహాడ్, అనాజిపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. నమస్తే తెలంగాణ దినపత్రికలో 'లారీలు రాక నిలిచిన ధాన్యం కొనుగోళ్లు' అని కథనం ప్రచురితం కాగా స్పందించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. లారీ లోడ్ అయిన వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, సరైన తేమ శాతం రాగానే కొనుగోలు చేసి సెంటర్‌కు కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓ వేణుమాధవ్, తాసీల్దార్ లాలూనాయక్, ఏఓ అనిల్ నాయక్, ఏపీఎం అజయ్‌నాయక్, ధనలక్ష్మి ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి : అదనపు కలెక్టర్

చివ్వెంల : ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ పద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.

పాలకవీడులో ఆరోగ్య కేంద్రం : డీఎంహెచ్ఓ కోటాచలం

పాలకవీడులో ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

పాలకవీడు, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలో ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిందని దీన్ని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడుతూ మండల కేంద్రంలో గల ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలోనే ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

పెన్‌పహాడ్ : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి కోటాచలం తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవంతి, చంద్రశేఖర్, సైదులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

తుంగతుర్తి, ఏప్రిల్ 22 : మండల కేంద్రానికి చెందిన డేగావత్ రమేశ్ రాథోడ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. రమేశ్ రాథోడ్ స్నేహితులు రూ.38వేలు సమీకరించి మంగళవారం ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పెండెం శ్రీనివాస్, కటకం ఉప్పలయ్య, కునియత్ నవీన్, అంబటి శ్రీను, నాగమణి, లక్ష్మి, ప్రమీల, ఉస్మాన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

గరిడేపల్లి, ఏప్రిల్ 22 : మండల పరిదిలోని గారకుంటతండాలో ఆరు రోజుల క్రితం గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బచ్చలకూరి సైదులు అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు సైదులు కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుగులోతు రత్తి,రామ్‌నాయక్, నరేందర్‌నాయక్, సందీప్‌నాయక్, లచ్చిరాంనాయక్, నాగరాజునాయక్, బచ్చలకూరి కోటయ్య, మైసయ్య, నాగయ్య, మట్టయ్య తదితరులున్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి : వెంకటరమణ

మేళ్లచెర్వు : చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

మేళ్లచెర్వు, ఏప్రిల్ 22 : గర్భిణులు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటరమణ సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణ పక్షోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసనం, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రియాంక, శ్రీలత, రత్నకుమారి, వెంకటనరసమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

గరిడేపల్లి : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని గడ్డిపల్లి కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి అన్నారు. గడ్డిపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోషకాహారం ప్రాముఖ్యత, చిరు ధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 25మంది గర్భిణులు, బాలింతలు, పిల్లలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

38సార్లు రక్తదానం

రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయుడు రాజశేఖర్

గరిడేపల్లి/కోదాడ, ఏప్రిల్ 22 : మండలంలోని రంగాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న చారుగుండ్ల రాజశేఖర్ 38సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. కోదాడ మండలం వేపలమాధారానికి చెందిన వృద్ధురాలు బాణోతు సీతమ్మ ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కావడంతో మంగళవారం రక్తదానం చేశారు. రాజశేఖర్ విజయీభవ ట్రస్ట్ వ్యవస్థాపకుడిగా, స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను గరిడేపల్లి పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో అభినందించారు.

సాయి బృందావన్ బార్ అండ్ రెస్టారెంట్‌కు జరిమానా

నిల్వ చికెన్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 22 : పట్టణంలోని ఎంజీ రోడ్డులో గల సాయి బృందావన్ బార్ అండ్ రెస్టారెంట్‌కు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు సిబ్బంది మంగళవారం రూ.5వేల జరిమానా విధించారు. రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించగా ఫ్రిజ్‌లో నిన్నటి నుంచి నిల్వ ఉన్న చికెన్‌ను గుర్తించి జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. పట్టణంలోని హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్‌ల నిర్వాహకులు నిల్వ ఉన్న ఆహారాన్ని వినియోగిస్తే తగిన చర్యలు తీసుకోవడంతో పాటు సీజ్ చేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

భూ భారతిపై అవగాహన

సూర్యాపేట/పెన్‌పహాడ్, ఏప్రిల్ 22 : జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో భూ భారతి చట్టం -2025పై మంగళవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓ వేణుమాధవరావు, తాసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ధరావత్ లాలూనాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, అనిల్‌కుమార్, ఏపీఎం అజయ్‌నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భుజంగరావు ఉన్నారు.

మఠంపల్లి : మండల పరిధిలోని వీఆర్ఎల్ ఫంక్షన్‌హాల్‌లో నేడు ఉదయం 9 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ మంగా రాథోడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరోజు జైలు, జరిమానా

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 22 : ఏప్రిల్ 18న సాయంత్రం సూర్యాపేట జనగాం ఎక్స్ రోడ్డులో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి ఓ వ్యక్తి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. అదుపులోకి తీసుకొని సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. వెంకటరమణ ముందు మంగళవారం హాజరుపర్చగా ఒకరోజు జైలు శిక్ష, రూ. 4వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఎస్ఐ బాలూనాయక్ సూచించారు.

పూర్వ విద్యార్థుల చేయూత

గరిడేపల్లి, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 1999-2000 విద్యా ఏడాదిలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలకు బీరువా, కుర్చీలను మంగళవారం ఎంఈఓ, హెచ్ఎం ఛత్రూనాయక్‌కు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాల సైదులు, మాతంగి గోపిబాబు, వీరాంజనేయులు, వేణుగోపాల్, బీబీ జాని, షేక్ నజీర్, సైదులు, సుకన్య, సోని, శాంతకుమారి, రజిని, ఇందిర మమత, సరస్వతి, నాగమణి, పావని, నాగయ్య, నాగరాజు, నాగజ్యోతి, విజయ, రామాంజనేయులు ఉనారు.

వక్ఫ్ బిల్లును రద్దు చేసే వరకు ఉద్యమించాలి : ఆవాజ్

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 22 : మైనారిటీల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకొనే వరకు ఉద్యమించాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ డిమాండ్ చేశారు. స్థానిక మమత బ్యాంకెట్ హాల్‌లో మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం 2025 – రాజ్యాంగ విరుద్ధంపై అనే అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ముస్లిం మత పెద్దలు మౌలానా ముజఫర్ అతహర్, మహ్మద్ ఖాలేద్ అహ్మద్, మహ్మద్ అస్లార్ సాహెబ్, హమీద్‌ఖాన్ పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాన్ని పెంపొందించాలి : డీఈఓ

పెన్‌పహాడ్ : సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ అశోక్

పెన్‌పహాడ్, ఏప్రిల్ 22 : విద్యా సామర్థ్యాన్ని పెంపొందిచినప్పుడే విద్యార్థులు అధిక ఫలితాలు సాధించగలుతారని డీఈఓ అశోక్ అన్నారు. పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని కేజీబీవీలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల హై స్కూళ్ల హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ రవి, వసరాంనాయక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు మల్లారెడ్డి, ప్రభాకర్, అనాజిపురం మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, కేజీబీవీ ఎస్ఓ అసియా జబీన్ బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల ప్రభుత్వ పాఠశాలల సమీక్ష సమావేశాన్ని ఎంఈఓ పానుగోతు ఛత్రూనాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువు, పరీక్షల విధానం, బడిబాట, ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంపు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ కే.కనకయ్య, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఎం.సువర్ణ, డి.నాగమణి, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లు, సీఆర్పీలు ఆర్.రామకృష్ణ, ఏ.అశోక్, వెంకటేశ్వర్లు, రాములు, ఉమ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : హెచ్ఎం మధు

నూతనకల్‌లో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, ఏప్రిల్ 22 : ప్రభుత్వ పాఠశ